క్లుప్తంగా

నేడు డయల్ యువర్ డీఎం

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రయాణికులు మంగళవారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో సమస్యలు, సలహాలు తెలపవచ్చునని డిపో మేనేజర్ మల్లికార్జునరెడ్డి తెలిపారు. సెల్ నంబర్ 9959225777కు ఫోన్ చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నూతన సభ్యుల నియామకం

ప్రొద్దుటూరు క్రైం : స్థానిక వైఎంఆర్ కాలనీలో సోమవారం భారతీయ జనతా యువమోర్చా సభ్యులను నియమించారు. యువమోర్చా పట్టణాధ్యక్షునిగా వరప్రసాద్‌రెడ్డి, జనరల్ సెక్రటరీలుగా కపిల్‌రెడ్డి, చరణ్‌కుమార్, పట్టణ ఉపాధ్యక్షురాలిగా జయలక్ష్మిని నియమించారు. పట్టణ వైస్‌ప్రెసిడెంట్‌గా హరీష్, సెక్రటరీలుగా వంశీకృష్ణ, రుద్రగణపతి, ట్రెజరర్‌గా సతీష్‌లు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో యువమోర్చా జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్, ఇన్‌చార్జి లోకేష్, భూమిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ కోనేటి కృష్ణప్రదీప్‌రెడ్డి, వంకధార నరేందర్‌రావు, ప్రొద్దుటూరు అసెంబ్లీ కో కన్వీనర్ పర్లపాడు గౌరీశంకర్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు జబీవుల్లా పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి

కడప సెవెన్‌రోడ్స్ : ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో పని చేస్తున్న క్లాప్ డ్రైవర్లకు ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ కోరారు. సోమవారం జేసీ గణేష్‌కుమార్‌కు ఈ మేరకు విన్నవించారు. తాను కమిషనర్‌తో మాట్లాడి వేతనాలు అందించేలా చూస్తానని జేసీ అన్నారు.

నేడు, రేపు నీటి సరఫరా బంద్

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు పట్టణంలో మంగళ, బుధవారాల్లో నీటి సరఫరాను బంద్ చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో మెగా ఇంజినీరింగ్ వర్క్స్ వారు మైలవరం నుంచి నూతనంగా వేసిన పైపులైన్ జమ్మలమడుగు రోడ్డులోని ధర్మాపురం వద్ద లీకేజీ అవుతుండటంతో మరమ్మతుల కోసం నీటి సరఫరాను నిలిపివేశామని ఆయన పేర్కొన్నారు. ఆర్ట్స్ కాలేజి రోడ్డు, గోపి రైస్ మిల్ రోడ్డు, దొరసానిపల్లె రోడ్డు, భావన్నారుషి దేవాలయం వినాయక నగర్, పవర్ హౌస్‌రోడ్డు, వరలక్ష్మీ అపార్ట్‌మెంట్, రామేశ్వరం, వసంతపేట, బంగారయ్య కొట్టాలు, హనుమాన్ నగర్, శ్రీరామ్ నగర్, సుందరాచార్యుల వీధి, మౌలానా ఆజాద్ 1, 2, 3, 4 వీధులు, కొంపలపుల్లన్న వీధి తదితర ప్రాంతాలకు 12, 13వ తేదీల్లో నీటి సరఫరా ఉండదని వివరించారు.

బండలాగుడు పోటీలు

గోపవరం : మండలంలోని నెల్లూరు – ముంబై జాతీయ రహదారి పక్కనే ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద కార్తీక మాసం చివరి సోమవారం వన భోజనాల సందర్భంగా ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలు పోటాపోటీగా కొనసాగాయి. వైఎస్సార్ జిల్లాకు సంబంధించి 10 జతల వృషభాలు పోటీల్లో పాల్గొన్నాయి. మొదటి బహుమతి రూ.30 వేలు, రెండవ బహుమతి రూ.20 వేలు, మూడవ బహుమతి రూ.10 వేలు, నాల్గవ బహుమతి రూ.5 వేలు చొప్పున నిర్వాహకులు విజేతలకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గోపవరం మల్లికార్జునరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ గోపవరం ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ వెంకటలక్షుమ్మ, ఎంపీటీసీ గోపవరం సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

టీకాలతో పెరగనున్న వ్యాధినిరోధక శక్తి

ప్రొద్దుటూరు క్రైం : పిల్లలకు టీకాలు వేయించడం వల్ల వారిలో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి డాక్టర్ ఆలీ తెలిపారు. కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చెన్నమరాజుపల్లె, గోపవరం, ఇందిరానగర్, హౌసింగ్ బోర్డు, ఆచార్ల కాలనీల్లో నిర్వహిస్తున్న మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ కృష్ణమ్మ, సూపర్‌వైజర్ బీపీ వరప్రసాద్, చంద్రకళ, సీహెచ్‌ఓ బేబీ, ఆరోగ్య కార్యకర్తలు యశోద, జ్యోతి, నాన్సి, సుమలత, హెల్త్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఆశా కార్యకర్తలు బిందు, మాబుచాన్, శ్రీవాణి, కల్యాణి పాల్గొన్నారు.

అన్నప్రసాదం పంపిణీ

ప్రొద్దుటూరు : స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. బుశెట్టి ధనలక్షుమ్మ, శ్రీరాములు కుమారుడు, కోడలు బుశెట్టి రామ్మోహన్‌రావు, లక్ష్మీలత, అలాగే శెట్టిపల్లె సిద్ధారెడ్డి, లక్ష్మీదేవిల కుమారుడు సిద్దేశ్వర్‌రెడ్డి, కుమార్తె సంధ్య, అల్లుడు సందీప్‌రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు మురుకూటి సూర్యనారాయణరెడ్డి, సభ్యులు లింగారెడ్డి, విష్ణు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : స్థానిక రామేశ్వరంలోని ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా 10 వేల మంది భక్తులకు అల్పాహారం అందించామన్నారు. ఇది 13వ సారని అని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హర.. హర.. మహాదేవా..

'హర హర మహాదేవ.. శంభో శంకరా' అంటూ భక్తులు ప్రణమిల్లారు. శివనామస్మరణతో శైవక్షేత్రాలు మార్మోగాయి. కార్తీక మాస చివరి సోమవారాన్ని ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించారు. శ్రీ పార్వతీపరమేశ్వరులకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించారు. తమను చల్లగా చూడాలని వేడుకున్నారు.

– సాక్షి, నెట్‌వర్క్


ప్రొద్దుటూరు కల్చరల్ : కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు


బి.కోడూరు : మేకవారిపల్లె గ్రామ సమీపాన ఉన్న 108 శివలింగాలు


కాశినాయన: అక్కంపేట శివాలయంలో..


ప్రొద్దుటూరు కల్చరల్ : రాంనగర్ పట్టాభిరామ ఆలయంలో శివపార్వతుల కల్యాణం


ప్రొద్దుటూరు కల్చరల్ : అన్నప్రసాదం పంపిణీ


మైదుకూరు : తిరుమలనాథ స్వామి ఆలయంలో శివకేశవులు


ప్రొద్దుటూరు కల్చరల్ : అగస్త్యేశ్వరస్వామి


చాపాడు : అల్లాడుపల్లెలో వీరభద్రస్వామి


రాజుపాళెం : వెల్లాలలో పార్వతీదేవి


చాపాడు : అల్లాడుపల్లెలో కేధారేశ్వరస్వామి


పోరుమామిళ్ల: శివాలయంలో దుర్గా హోమం

వైభవంగా చౌడేశ్వరిదేవి జ్యోతి ఉత్సవాలు


జ్యోతిని తలమీద ఉంచుకుని నృత్యం చేస్తున్న భక్తులు

ప్రొద్దుటూరు కల్చరల్ : పట్టణంలో చౌడేశ్వరిదేవి జ్యోతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి ప్రారంభమైన ఈ ఉత్సవాలు సోమవారం మధ్యాహ్నం వరకు కొనసాగాయి. భక్తులు చౌడేశ్వరిదేవి జ్యోతిని తలపై ఉంచుకుని మంగళవాయిద్యాలకు లయబద్ధంగా నృత్యం చేస్తూ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో స్మరించారు. పలు చౌడేశ్వరిదేవి ఆలయాల్లో అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవాంగ పేటలోని జ్యోతి మండపం నుంచి 6 జ్యోతులను వెలిగించి ఉత్సవాలను చేశారు. విజయనగరం వీధి, శ్రీరాంనగర్ తదితర ప్రాంతాల్లో అమ్మవారి ఉత్సవమూర్తిని, జ్యోతులను వైభవంగా ఊరేగించారు. కార్యక్రమంలో దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వుట్టి నాగశయనం, దేవాంగ కల్యాణ మండప అధ్యక్షుడు చంద్రశేఖర సుబ్రహ్మణ్యం, కార్యదర్శి ఈశ్వరయ్య, సుబ్బరాయుడు, శివ, లక్ష్మినారాయణ, వీరప్రసాద్, గిద్దలూరు గంగాజలంధర్, వీరమోహన్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని రామేశ్వరం, వసంతపేట, శ్రీరాంనగర్, దొరసానిపల్లె తదితర ప్రాంతాల్లో చౌడేశ్వరిదేవి ఆలయాల్లో జ్యోతి ఉత్సవాలను నిర్వహించారు.

కనుల పండువగా రథోత్సవం


రథోత్సవంలో భద్రావతిభావన్నారాయణస్వామి

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక రామేశ్వరంలోని శ్రీ భద్రావతి భావన్నారాయణస్వామి ఆలయంలో పద్మశాలీయ బహూత్తమ సంఘం ఆధ్వర్యంలో స్వామివారి బ్రహోత్సవాలలో భాగంగా రథోత్సవాన్ని పురవీధులలో కనులపండువగా నిర్వహించారు. భద్రావతి భావన్నారాయణస్వామి ఉత్సవ మూర్తులను అలంకరించి ప్రత్యేకంగా రూపొందించిన రథంపై ఆశీనులను చేసి పురవీధులలో ఊరేగించారు. ఆదివారం అర్ధరాత్రి ప్రారంభమైన ఈ రథోత్సవం సోమవారం ఉదయం వరకు కొనసాగింది. కార్యక్రమంలో పద్మశాలీయ బహూత్తమ సంఘం అధ్యక్షుడు మేరువ పెంచలయ్య, ప్రధాన కార్యదర్శి సోము జానకిరామయ్య, కార్యనిర్వాహక అధ్యక్షుడు నందం లక్ష్మణకుమార్, కోశాధికారి గునిశెట్టి సురేష్‌బాబు, నందం రామయ్య, నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

కమనీయంగా అయ్యప్ప గ్రామోత్సవం


విశేష అలంకరణలో అయ్యప్పస్వామి

ఖాజీపేట : పట్టణంలో శ్రీ అయప్పస్వామి గ్రామోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. అయ్యప్పస్వామి ఆలయంలో అయ్యప్పస్వామితో పాటు సుబ్రమణ్య స్వామి, వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పోరుమామిళ్ల : పట్టణంలోని పురాతన శివాలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు తులసి సుధాకర్ అయ్యప్పస్వామి పడిపూజను ఘనంగా నిర్వహించారు. పోరుమామిళ్లతోపాటు పరిసర గ్రామాలకు చెందిన అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక పెన్నానదీ తీరంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం సాయంత్రం అయ్యప్పస్వామి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు స్వామి అయ్యప్ప సేవా సంఘం అధ్యక్షుడు నామా రమేష్‌బాబు, ఉపాధ్యక్షుడు మనోహర్ తెలిపారు.

ఘనంగా మునయ్యస్వామి తిరునాల


ప్రత్యేక అలంకరణలో మునయ్యస్వామి

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక రామేశ్వరంలోని అవధూత మునయ్యస్వామి ఆలయంలో సోమవారం తిరునాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి విశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకుని కొబ్బరికాయలు కొట్టి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

ఎల్లో గ్యాంగ్ విష ప్రచారాలను తిప్పికొట్టాలి


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె.సురేష్‌బాబు

బద్వేలు అర్బన్ : పేదల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై టీడీపీ విష ప్రచారాలు, ఎల్లో మీడియా అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, కడప మేయర్ కె.సురేష్‌బాబు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక నెల్లూరు రోడ్డులోని ఎస్‌ఆర్‌ఎస్‌టీ ఫంక్షన్ హాలులో నిర్వహించిన వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశంలో ఆయన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలతో కలిసి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయసాధన కోసం పుట్టిందే వైఎస్సార్‌సీపీ అన్నారు. ఏళ్ల తరబడి ప్రజల మధ్య తిరిగి అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తూ ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేశారన్నారు. దీన్ని ఓర్వలేని టీడీపీ నాయకులు, వారికి అండగా నిలిచిన ఎల్లోమీడియా దుష్ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని చెప్పారు. వాటన్నింటిని తిప్పికొట్టాల్సిన బాధ్యత వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా ప్రతినిధులపై ఉందన్నారు. అలానే సంక్షేమాభివృద్ధిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

కీలకపాత్ర పోషించాలి

దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సోషల్ మీడియా ప్రతినిధులు కీలకపాత్ర పోషించాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు పేర్కొన్నారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఆర్‌ఆర్‌డీ ప్రభుత్వ సలహాదారు పి.నాగార్జునరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యాన సలహాదారు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, కుడా చైర్మన్ గురుమోహన్, వైఎస్సార్‌సీపీ సోషల్‌మీడియా జిల్లా కన్వీనర్ వివేకానందరెడ్డి, కో కన్వీనర్ నిశాంత్, నియోజకవర్గ కన్వీనర్ వరకుమార్, ప్రజాప్రతినిధులు, సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర కిట్ల పంపిణీ


కిట్లను అందజేస్తున్న ఎంపీపీ వీరనారాయణరెడ్డి

బ్రహ్మంగారిమఠం : ఈ నెల 15 నుంచి నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్ర క్రీడలకు సంబంధించిన కిట్లను ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి సోమవారం పంచాయతీ కార్యదర్శులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వెంగమునిరెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో ఆటల పోటీలు నిర్వహించాలన్నారు. ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ రకాల క్రీడల కిట్లను పంపిణీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ జాన్‌కెనడా, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

చెత్త బుట్టల పంపిణీ

బ్రహ్మంగారిమఠం : స్వచ్ఛ భారత్‌లో భాగంగా ప్రభుత్వం మూడవ విడతగా ప్రతి కుటుంబానికి 1 చెత్త బుట్టను అందిస్తుందని ఎంపీడీఓ వెంగమునిరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం మండలంలోని 11 గ్రామ పంచాయతీలలో 13,500 కుటుంబాలకు చెత్త బుట్టలు వచ్చాయన్నారు. పంచాయతీ కార్యదర్శులు పంపిణీకి సిద్ధం చేయాలన్నారు.

బకాయిలు చెల్లించాలి

ప్రొద్దుటూరు కల్చరల్ : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థిక బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఏపీటీఎఫ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 12వ పీఆర్సీ కమిషన్ వెంటనే బాధ్యతలు చేపట్టాలని కోరారు. సమావేశంలో ఏపీటీఎఫ్ నాయకులు శ్రీనివాసరెడ్డి, రమేష్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

బాబు కూలగొడితే.. సీఎం జగన్ నిర్మిస్తున్నారు

ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి


బీటీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

మైదుకూరు : టీడీపీ హయాంలో చంద్రబాబు ఆలయాలను కూలగొడితే.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలయాలను నిర్మిస్తున్నారని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి తెలిపారు. మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఎల్లంపల్లె వద్ద వెలసిన శ్రీతిరుమలనాథ స్వామి ఆలయంలో కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు మైదుకూరు – బద్వేలు రహదారిలో గగ్గితిప్ప వద్ద నుంచి తిరుమలనాథ స్వామి ఆలయం వరకు రూ.1.50 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో గతంలో ఎల్లంపల్లె తిరుమలనాథ స్వామి ఆలయానికి సరైన రోడ్డు ఉండేది కాదన్నారు. ప్రస్తుతం రూ.1.50 కోట్లతో బీటీ రోడ్డును వేసి ప్రారంభించామని చెప్పారు. అలాగే ఖాజీపేట సమీపంలో ఉన్న నాగనాదేశ్వర స్వామి ఆలయం వద్ద రూ.50 లక్షలతో సీసీ రోడ్లు వేసినట్లు తెలిపారు. ఖాజీపేట నాగనాథేశ్వరస్వామి ఆలయం వరకు రూ.45 లక్షలతో బీటీ రోడ్డు వేయనున్నామని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. బ్రహ్మంగారిమఠం ఆలయ అభివృద్ధికి రూ.10 కోట్లను మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఎమ్మెల్యే వెంట ఏపీఐఐసీ ఆప్కో డైరెక్టర్లు గంగాధర్‌రెడ్డి, ఉదయగిరి వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, జెడ్పీటీసీ ఎ.ప్రసన్నలక్ష్మి, వైస్‌ఎంపీపీ ఊటుకూరు రఘురామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఏవీ సుబ్బారెడ్డి, మండల అధ్యక్షుడు గల్లా నరసింహారెడ్డి, దువ్వూరు ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, తిప్పిరెడ్డిపల్లె సర్పంచ్ బండి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నెలాఖరుకు ఆలయాలకు కమిటీలు

ఈనెలాఖరుకల్లా నియోజకవర్గంలోని అనేక ఆలయాలకు పాలకమండళ్లను ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి వెల్లడించారు. మైదుకూరులోని శ్రీభీమేశ్వర, లక్ష్మి మాధవ రాయస్వామి ఆలయంతోపాటు మరికొన్ని ఆలయాలకు కమిటీలను వేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

ఎంపీటీసీకి పరామర్శ

ఖాజీపేట : కొత్తపేట ఎంపీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి మోకాలి ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆపరేషన్‌కు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక వసంతపేటలోని మున్సిపల్ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 1983లో ఎస్ఎస్‌సీ చదివిన విద్యార్థులు 40 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. నాటి గురువులు శివరామిరెడ్డి, కాంతాబాయి, ఎస్వై ఈశ్వర్‌రెడ్డి, బాలనారాయణరెడ్డి, ఏసీ దస్తగిరి, నారపురెడ్డిలను వారు పూలమాల, శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు.

ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయం


బద్వేలు అర్బన్ : సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

బద్వేలు అర్బన్ : ప్రజల సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మహబూబ్‌నగర్ సచివాలయం ఆవరణలో సోమవారం ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ గురుమోహన్, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అల్లాబకాష్, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఉమర్, జేసీఎస్ కన్వీనర్ యద్దారెడ్డి, ఆయా వార్డుల ఇన్‌చార్జిలు షఫి, మౌలాలి, చెన్నకృష్ణారెడ్డి, మున్సిపల్ డీఈ సుమన్‌రెడ్డి, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

ఖాజీపేట : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని సోమవారం ఖాజీపేట మండలం కొత్తపేట గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు, వివిధ పథకాల ద్వారా ప్రజలకు అందించిన నిధుల వివరాల బోర్డును ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మళ్లీ ఆదరించాల్సిన ఆవశ్యకతను వివరించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, కొత్తపేట ఈశ్వర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, వాకమళ్ళ నారాయణరెడ్డితోపాటు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మడూరుకు రూ.16.07 కోట్ల కేటాయింపు

చాపాడు : మడూరు గ్రామ సచివాలయ పరిధిలో నాలుగున్నరేళ్లలో రూ.16.07 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టి, ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందజేసిందని మండల అధ్యక్షులు లక్షుమయ్య అన్నారు. మండలంలోని మడూరు గ్రామ సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, యువజన ప్రధాన కార్యదర్శి మడూరు వినయ్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సీమోన్, మాజీ ఎంపీటీసీ వెంకటసుబ్బయ్య, రామిరెడ్డి, చిన్న వరదాయపల్లె వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

మేలు చేసిన సీఎం జగన్‌ను ఆదరించండి

ప్రొద్దుటూరు : సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ సుపరి పాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలందరూ ఆదరించాలని ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్ తెలిపారు. మండలంలోని సోములవారిపల్లె పంచాయతీ పెన్నానగర్ సచివాలయం–4లో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ సర్పంచ్ మోపూరి ప్రశాంతి, ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మార్తల ఓబుళరెడ్డి, ఎంపీటీసీ మౌనిక బోస్, వైఎస్సార్‌సీపీ నాయకులు బాబు, మురళి, జమాల్, రాజ్, షేక్ బాషా, సచివాలయ ఉద్యోగులు, కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ రూ.25 లక్షలకు పెంపు హర్షణీయం

వైఎస్సార్ ఆరోగ్యశ్రీ వ్యయాన్ని రూ.25 లక్షలకు పెంచడం హర్షణీయమని వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కామిశెట్టి బాబు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 21వ సచివాలయం పరిధిలో సోమవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు ఇన్‌చార్జి చాను, ఏసీపీ మునిరత్నం, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రతి నిరుపేదకు ప్రభుత్వ పథకం అందాలంటే..

బ్రహ్మంగారిమఠం : ప్రతి నిరుపేదకు ప్రభుత్వ పథకం అందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావాలని ప్రజలు కోరుతున్నారని ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి తెలిపారు. మండలంలోని మల్లేపల్లెలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం నిర్వహించారు. సింగల్ విండో అధ్యక్షుడు నేలటూరు సుబ్బారెడ్డి, ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, ఉపసర్పంచ్ సి.కొండారెడ్డి, పంచాయతీ పరిధిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శి రమణయ్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సేవకులకు పురస్కారాలు


పురస్కారం అందుకున్న స్వచ్ఛంద సేవకులు

పోరుమామిళ్ల : వివేకానంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సోమవారం జరిగిన కార్యక్రమంలో స్వచ్ఛంద సేవ చేస్తున్న 19 మందికి స్ఫూర్తి పురస్కారాలు అందించారు. అదే సమయంలో సమాజ సేవపై యువతకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సమాజంలో అనాథలుగా, యాచకులుగా తిరుగుతున్నవారు మృతి చెందితే అన్నీ తామై, సంప్రదాయ రీతిలో వివేకానంద ఫౌండేషన్ సభ్యులు అంత్యక్రియలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందేనన్నారు. అలాంటి 19 మందికి జ్ఞాపికలిచ్చి, శాలువాలతో సత్కరించిన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రామతులసి, కళాశాల ప్రిన్సిపాల్ రామిరెడ్డి, అధ్యాపకులు చంద్రశేఖర్‌రెడ్డి, సంస్థ గౌరవ సలహాదారు రాజోలి శ్రీధర్‌రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.